# Star Health medical camps to raise awareness on healthcare

## హెల్త్‌కేర్‌పై అవగాహన పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో స్టార్ హెల్త్‌గా హెల్త్ క్యాంప్‌లు

**విశాఖపట్నం, జూలై 14, సిటిజన్స్ రిపోర్టర్ న్యూస్ :**

భారతదేశపు అగ్రగామి స్టాండ్-అలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అయిన 'స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్', ప్రస్తుతం నిర్వహిస్తున్న తమ మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో ప్రివెంటివ్ హెల్త్‌కేర్‌పై(ముందస్తు ఆరోగ్య రక్షణ) అవగాహనను పెంపొందిస్తోంది. వినియోగదారులకు సేవలు అందించడంలో కంపెనీ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రజలలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకో వడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం మరియు సకాలంలో వైద్య సలహాలు తీసుకోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్టార్ హెల్త్ సంస్థ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో చేపట్టిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం ద్వారా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ మరియు ఖమ్మంలలో దాదాపు 5,000 మందికి పైగా ప్రజలు లబ్ధి పొందారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతోంది. ఈ హెల్త్ క్యాంప్‌లను స్టార్ హెల్త్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర బహిరంగ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లలో బీఎమ్ఐ తనిఖీ, దయాబ ెటిస్ పరీక్ష, హైపర్‌టెన్షన్ పరీక్ష, ఈసీజీ , లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, కంటి పరీక్షలు మరియు దంత వైద్య పరీక్షలు వంటి అనేక రకాల సేవలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మెడికవర్, మ్యాక్స్ విజన్, క్లోవ్ డెంటల్, యశోద, శ్రీకర, కిమ్స్ , అర్చన హాస్పిటల్స్‌డఆనంద ఇన్‌స్టిట్యూట్ మరియు మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్‌డరీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రముఖ వైద్య సంస్థల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంపై స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ బిజినెస్ హెడ్ శ్రీ శ్రీనివాస్ కేబీబీ మాట్లాడుతూ, "స్టార్ హెల్త్ 20సంవత్సరాల సేవలను పూర్తి




చేసుకున్న తరుణంలో, సమాజంలో వ్యాధుల నివారణ మరియు ముందస్తు జాగ్రత్తలపై అవగాహనను పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మేము నిర్వహిస్తున్న ఈ మెగా హెల్త్ క్యాంప్‌ల ద్వారా అవసరమైన పరీక్షలు, వైద్య సలహాలను కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రాంతాల ద్వారా ప్రజలకు మరింత దగ్గర చేస్తున్నాము. దీనితో పాటు, సాధారణ ప్రజలు కూడా మా 'స్టార్ హెల్త్ కస్టమర్ యాప్' ద్వారా ఉచితంగా 24/7 వర్చువల్ డాక్టర్ సంప్రదింపులను బుక్ చేసుకోవచ్చు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇలాంటి ముందస్తు వైద్య సలహాలు ఎంతో ఉపయోగపడతాయి" అని అన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లతో పాటు, కంపెనీ తన సిఎస్ఆర్ నిధుల ద్వారా 'ఆరోగ్య సేవ కేంద్ర' క్లినిక్‌లను ఏర్పాటు చేసి, పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్నూలులోనూ, తెలంగాణలోని ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ మరియు మహబూబ్‌నగర్ లలోనూ ఈ ఆస్క్ క్లినిక్‌లు ప్రస్తుతం పనిచేస్తున్నాయి.